యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహుడి నిత్యోత్సవం

నిత్య తిరుకల్యాణం జరిపిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, మే 9 : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వామి, అమ్మ వార్ల నిత్యోత్సవాలు వైభవంగా జరిగాయి. గురువారం తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం నిర్వహించారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖమండపంలో శ్రీవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా సువర్ణపుష్పార్చన జరిపించారు. వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులకు కొలుస్తూ హోమం నిర్వహించారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణతంతు జరిపించారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి, దర్బార్ సేవలు చేపట్టారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు చేశారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.18,56,670 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్, వేదికపై మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే సమయం వచ్చింది

- ఎన్నికల్లో తనను గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తా
- భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్
- మోటకొండూర్‌లో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం

మోటకొండూర్, మే 9 : ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, మోసకారి కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. గురువారం మోటకొండూర్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పదేండ్లపాటు రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం కాగానే రాష్ట్రంలో కరువు తాండవిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బ్రోకర్లు, పార్టీలు మార్చే జోకర్లకు ఎంపీ టికెట్లు కేటాయించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను, కేసీఆర్ చేసిన అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కేసీఆర్ బయటకు రాగానే రాష్ట్రంలోనే మార్పు వచ్చిందని, కాంగ్రెస్ నాయకులకు వణుకు మొదలైందని పేర్కొన్నారు. మీరంతా ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపిస్తే అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్, నార్ముల్ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, ఎంపీపీ పైళ్ల ఇందిరాసత్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి యుగేంధర్‌రావు, నాయకులు దూదిపాల రవీందర్‌రెడ్డి, పన్నాల అంజిరెడ్డి, బురాన్, అయిలయ్య పాల్గొన్నారు.

హాజరైన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

–మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగాలంటే బీఆర్ఎస్ గెలువాలి. మాజీ సీఎం కేసీఆర్ ఫలాలు కొనసాగించలేని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిందే. కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తోపాటు కాంగ్రెస్ హామీ ఇచ్చిన తులం బంగారం ఇచ్చే వరకు కాంగ్రెస్‌పై ఒత్తిడి చేస్తాం. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌కి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి.

కాంగ్రెస్ వచ్చింది... కష్టాలు తెచ్చింది

–డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

అమలుగాని హామీలతో మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలకు కష్టాలు తెచ్చింది. రేవంత్‌రెడ్డి మాయ మాటలకు మోసపోయినట్లు ప్రజలు గ్రహించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి బుద్ధి చెప్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ముంచే ప్రయత్నం చేస్తుంది. రైతుబంధు, రైతుబీమా పథకాలను గంగలో కలిపేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి.

కాంగ్రెస్‌కు వాత పెట్టే సమయం వచ్చింది

–మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వాత పెట్టే సమయం వచ్చింది. నాలుగు నెలలు గడిచినా కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా ఉంది. బడుగు, బలహీనవర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది. ఎన్నికల్లో క్యామ మల్లేశ్‌ను గెలిపించాలి.

పనులను అడ్డుకుంటున్న ఫలక్‌నామా కాలనీవాసులు

భగీరథ పైప్‌లైన్ పనుల అడ్డగింత

సంస్థాన్ నారాయణపురం, మే 9 : మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలకు మూడు ఇంచుల పైపులతో మిషన్ భగీరథ నీళ్ల కనెక్షన్ ఇవ్వడం వల్ల తమ కాలనీకి నీళ్లు రావడం లేదని స్థానిక ఫలక్‌నామా కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ఉన్న మిషన్‌భగీరథ ట్యాంక్ నుంచి పాఠశాలకు ఏర్పాటు చేస్తున్న పైప్‌లైన్ పనులను గురువారం వారు అడ్డుకున్నారు. అద్దె భవనంలో పాఠశాలను నిర్వహిస్తున్నందున నీటి సరఫరా బాధ్యతను సంబంధిత యజమాని చూసుకోవాల్సి ఉండగా.. సదరు పాఠశాల భవనం అధికార పార్టీకి చెందిన వ్యక్తిది కావడంతో అధికారులు కాలనీకి రావాల్సిన నీటిని పాఠశాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

ఆలేరు రూరల్ : కొలనుపాకలో ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్

తుర్కపల్లి : ధర్మారంలో ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తేజస్వీ నిఖిల్

భువనగిరి సిటీ : బహార్‌పేటలో ఇంటింటి ప్రచారం

బీఆర్ఎస్ జోరు.. ప్రచార హోరు

- అభివృద్ధి జరుగాలంటే కారు గుర్తుకు ఓటేయండి
- భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్
- బీఆర్ఎస్‌కు ఓటేయాలని నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ శ్రేణుల ఇంటింటి ప్రచారం
- దండులా కదలివచ్చి పబ్బతి పడుతున్న ప్రజలు

ఆలేరు రూరల్, మే 9 : అభివృద్ధి జరుగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ అన్నారు. గురువారం మండలంలోని కొలనుపాకలో ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, యాదగిరిగుట్ట జడ్పీటీసీ తోటకూర అనూరాధ, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తొట్ల స్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు జంగ స్వామి, విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు మామిడాల భానుచందర్, నాయకులు మామిడాల అంజయ్య, రఘుపతిరెడ్డి, కొండల్, నరేశ్, ప్రవీణ్, సంతోష్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని పటేల్‌గూడెంలో బీఆర్ఎస్ శ్రేణులు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బండ జహంగీర్, వెంట్రుక మధు, బండ రమేశ్, వస్పరి ఐలయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి : భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోరుతూ.. నియోజకవర్గంలో ప్రచారం జోరుగా కొనసాగుతుంది. సొమ్ముడు, బడుగు వర్గానికి చెందిన వ్యక్తి మల్లేశ్‌ను గెలిపించాలని గురువారం తుర్కపల్లి మండలంలోని మాదాపురం, ధర్మారం, పెద్దతండా, గుండ్లగూడెంలో జడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీ నిఖిల్ ఇంటింటికీ తిరిగి నమూనా ఈవీఎం చూపిస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జూకంటి శ్రీకాంత్, రాజయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజాపేట : క్యామ మల్లేశ్ గెలుపు కోసం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, సీసీ బ్యాంక్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు బెడిదె వీరేశం, సట్టు తిరుమలేష్, ఎర్రగోకుల జశ్వంత్, బిల్లకుదురు రాజు, కాకల్ల ఉపేందర్, గుర్రం నర్సింహులు, రేగు సిద్ధులు, బొంగోని ఉప్పలయ్యగౌడ్ పాల్గొన్నారు.

వలిగొండలో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతి ఓటరును కలిసి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, రైతుబంధు సమితి మాజీ జిల్లా డైరెక్టర్ బీసు ధనలక్ష్మి, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు సోలిపురం అరుణ, మాధవి, రాజుగౌడ్, ఉపేందర్‌రెడ్డి, విశాల్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి సిటీ : భువనగిరి పట్టణంలోని 25వ వార్డులోని బహార్‌పేట, వంజరివాడలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఓటర్లకు నమూనా ఈవీఎం చూపిస్తూ, కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలేరు లక్ష్మణ్ రావు, పెంట మల్లేశ్, ఎండీ జాని, శేఖర్, కిశోర్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దంతూర్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తుల శ్రీశైలంగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కంబాలపల్లి సత్తయ్యయాదవ్, కొసనం శేఖర్‌యాదవ్, సిద్ధగోని లింగస్వామిగౌడ్, పాక నర్సింహయాదవ్, జంగయ్యయాదవ్, భీమనగోని నర్సింహయాదవ్, సైదులు, లింగస్వామి, శివకుమార్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల, మున్సిపాలిటీ పరిధిలోని పలు వీధుల్లో బీఆర్ఎస్ శ్రేణులు క్యామ మల్లేశ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేశ్, జంగ శ్రీను, మండల వైస్ ఎంపీపీ లక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లం అనిత, నాయకులు దబ్బేటి శైలజ, ఇంద్రజ్యోతి, జానమ్మ, సోంమల్లు, అనిల్‌కుమార్, పరమేశ్, క్రాంతి రెడ్డి, వీరపెద్దులు, లక్ష్మయ్య, మల్లేశ్, మత్స్యగిరి పాల్గొన్నారు.

రామన్నపేట : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని ఆ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి అన్నారు. క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని వెల్లంకిలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పున్న వెంకటేశం, కార్యదర్శి పిట్ట మహేందర్‌రెడ్డి, నాయకులు గంట కరుణాకర్‌రెడ్డి, మండల నర్సింహ, జింక శేఖర్, వరికుప్పల కాశీరాం, భాస్కర్, తలారి నర్సింహ పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : బీఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు పలు తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజు, ఎంపీటీసీ శివరాత్రి సాగర్, బీఆర్ఎస్ నాయకులు గడ్డం మురళీధర్‌రెడ్డి, కుమర్ పాల్గొన్నారు.

వలిగొండ : క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు కంచనపల్లి, కేర్చిపల్లి, వెల్వర్తి, పహిల్వాన్‌పురం. ఎం.తుర్కపల్లిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ పల్సం రమేశ్, మొగుళ్ల శ్రీనివాస్, మద్దెల మంజుల, డేగల పాండరి, సోలిపురం దేవేందర్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం)లో క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : దంతూర్‌లో ఇంటింటి ప్రచారం చేసున్న గులాబీ శ్రేణులు

రాజాపేటలో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ భాస్కర్‌గౌడ్, నాయకులు

మోత్కూరు మున్సిపాలిటీలో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామన్నపేట : వెల్లంకిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సంస్థాన్‌నారాయణపురం : పోర్లగడ్డతండాలో ఓటు అభ్యర్థిస్తున్న వైస్ ఎంపీపీ రాజు, బీఆర్ఎస్ నాయకులు

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు రాంప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న రాంప్రసాద్

ఆలేరు రూరల్, మే 9 : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు బక్క రాంప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని రాఘవాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు పరిదె సంతోష్, ఆరె మల్లేశ్, కరికె మల్లేశ్, గుర్రాల రమేశ్, వెంటిక మధు, బండ జహంగీర్ పాల్గొన్నారు.

నేడు మోత్కూరులో క్యామ మల్లేశ్ రోడ్ షో

మోత్కూరు, మే 9 : భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ ఎన్నికల ప్రచార రోడ్ షో శుక్రవారం మోత్కూరులో జరుగనున్నట్లు ఆ పార్టీ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేశ్, జంగ శ్రీను గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ ఉంటుందని తెలిపారు. తుంగతుర్తి, ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, బూడిద భిక్షమయ్యగౌడ్ పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. మండల, మున్సిపాలిటీ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులు, ప్రజలు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ మీటింగ్‌లో పటాకుల మోత

- ఆ శబ్దానికి భయంతో కింద పడిపోయిన బాలిక
- కాలు విరగడంతో ఆస్పత్రికి తరలింపు

గాయపడిన బాలికను ఆస్పత్రికి తరలిస్తున్న తల్లిదండ్రులు

గుండాల, మే 9 : కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల కార్నర్ మీటింగ్‌లో పటాకుల మోత స్థానికులను ఇబ్బంది పెట్టింది. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి మీటింగ్‌లో మాట్లాడుతుండగా కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున పటాకులు కాల్చాయి. ఈ సమయంలో అక్కడే ఉన్న బాలిక గిరికత్తుల సాత్విక పటాకుల ఆ శబ్దానికి భయంతో పరుగెత్తుతూ కింద పడింది. దాంతో బాలిక కాలు విరిగింది. చికిత్స నిమిత్తం బాలికను తల్లిదండ్రులు ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఉన్న ఓ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ కంటికి గాయమైంది.

స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ రాజు

2కే రన్‌లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజు, స్థానికులు

చౌటుప్పల్, మే 9 : ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణకేంద్రంలో గురువారం గాయత్రి డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో 'నా ఓటు నా బాధ్యత' నినాదంతో 2కే రన్ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బత్తుల శ్రీశైలం, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బొడిగే బాలకృష్ణగౌడ్, తాడూరి పరమేశ్, కామిశెట్టి భాస్కర్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సుర్వి నర్సింహగౌడ్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలుంటే సమాచారం ఇవ్వాలి : ట్రాన్స్‌కో ఏఈ

చౌటుప్పల్, మే 9 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో రాత్రి వేళల్లో ఏమైనా విద్యుత్ సమస్యలు ఏర్పడితే సంబంధిత సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ట్రాన్స్‌కో ఏఈ రాజుల సతీశ్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. గాలివానకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే తమ సిబ్బంది దృష్టికి తేవాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 7901099560 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఆత్మకూరు(ఎం)లో ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న పోలీస్ బలగాలు

ఆత్మకూర్(ఎం)లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

ఆత్మకూరు(ఎం), మే 9 : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిజాయితీగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ నాగరాజు అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా గురువారం మండల కేంద్రంలో పోలీస్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రజలంతా సహకరించాలని కోరారు.

గ్యారెంటీలను విస్మరించిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- జడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్

తుర్కపల్లి, మే 9 : వంద రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని జడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో 6 గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని, 5 నెలలు గడిచినా ఏ ఒక్క గ్యారెంటీని పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు. సౌమ్యుడు, ఎలాంటి మచ్చ లేని భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో కో ఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు హరినాయక్, భిక్షపతి, మాన్‌సింగ్ పాల్గొన్నారు.